# కాళ్లు - వానకాళ్లు

అది ప్రేమకాదు. పేగుకాదు. ఆ లక్షణాన్ని ఏ మనడానికి నాకు లోకంలోని ఏ భాషలోని ఏ పేరూ తట్టడంలేదు. దిక్కులేని పక్షిలా ? కారు. ఏదో పనిచేసుకు బ్రదికేవాళ్లే. పసి పిల్లకాయలు పదునాలుగు పదుమూడేండ్ల మగకుఱ్ఱలు. రైలుస్టేషన్ ప్లాట్‌ఫారమ్‌మీద ఆలా ఒకళ్ళ కాళ్ళల్లోకి ఒకళ్ళకాళ్లు మెత్తలు మెత్తలుగా పడేసుకుని వొళ్లెఱుగని నిద్రపోతూయున్నారు. తెల్లాఱిపోయినా గాటమైన నిద్రపోతున్నారు. మహారాజుకైనా ఆలాంటి నిదరపట్టి ఉండదు ఒకప్పుడూను. ఊపిరి తప్ప వేరే చలనం ఆ పాపల్లో లేదు.

చటాల్న ఎవడో పరాయివాడు, అల్లరిబాజా ప్రాయపువాడు, బాగా మెలకువగొన్నవాడు, ఏం చేశాడూ ? ఒక అగ్గిపుల్ల వెలిగించి ఆవెలుగుతూ వెలుగుతూన్న అగ్గిపుల్లను ఆ నిదరోతూ ఉన్న కొండికల్లోని వొక్కని దండకంటించాడు. వెంటనే మెత్తలువడి కలతెరుగని ఆ చియితకల కాళ్లు—నాలుగో ఎనిమిదో—ఏలికపాముల్లా చలనంగొని చైతన్యం చూపిస్తూ, నాలుగునోళ్ళా " బాబోయి " యని అఱిచాయి.

వీడు. ఈ అగ్గిపుల్ల వి త్తినవాడు " ఓరి ! వెధవలు ! ఒకడి దండకంటిస్తే యందఱూ " బాబో ! " యని అఱిచారే ! ఇదెక్కడి కట్టు వీళ్ళది ! " యని ఆశ్చర్యంగా చెంతనున్న అరవ అయ్యర్‌తో విడ్డూరంగా విన్నవించేడు.

అరవ అయ్యర్ " అడ ! అడ ! ఆ వెధవల్ని లేపావు ? " అన్నాడు. " లేపాను, లేపితే ఏం ? " అన్నాడు ఆ లాతివాడు. అరవ అయ్యర్ " లేదారా ? " యని అడిగాడు. లాతివాడు

తిరిగిచూచేలో ఆ కూలి కుర్రవాండ్రు నలుగురూ తిరిగి కాళ్ళు నిశ్చలంగా యన్యోన్యం మెల్తలు వేసికొని నిద్రపోతూ వున్నారు.

అరవ అయ్యర్ “ స్ల్పింటర్సుమీద పడ్డా ఆ వెధవలలా స్లీప్ చేస్తూనేవుంటారు. ” అన్నాడు. లాతివాడు “ వాళ్ళా నిదర పోతూ ఉన్నారని కాదు నా వివ్వెరపాటు. తొలుత కడుపులో కాళ్ళు పెట్టుకు పదుకొన్న వాళ్ళకాళ్ళు ఈలా సాగి ఒకళ్ళ కాళ్ళతో ఒకళ్ళకాళ్లు ఏలా మెల్తలు పడ్డాయి? అంమకు శక్తి ఏలా వచ్చింది ఈ దరిద్రులుకి ” యని ప్రశ్నించాడు లాతివాడు.

అరవ అయ్యర్ “ వానకాళ్ళకు శక్తి ఏలా వచ్చింది? ఒక దానితో ఒకటి మెల్తపడుతూ భూమిమీద పడ్డానికి? ” అన్నాడు. ఆ మాట విని ఒక భాగ్యవంతుడు “ కాళ్ళు! వాన కాళ్లు! ” యని అనుకొంటూ, జెంటిల్‌మెన్సు వెయిటింగు రూములోంచి యివతలకు వచ్చి, ఆ యింకా నిదురపోతూయున్న నలుగురు నాముల్ని మొగాల్లోకంటాచూస్తూ “ వీళ్ళకాళ్ళకు మొగాలున్నాయి. అయ్యర్ — వానకాళ్ళకు? ” అన్నాడు, యంటూ ఆకాశంవంక చూచి ఈశ్వరార్పణంగా, ఒక్కొక్కని ముఖమ్మీద బొట్టెట్టినట్టు ఒక్కొక్క పావులాకాసు, తెల్లని వెండి పావులాకాసు అద్దాడు తన పర్సులోంచి పైకి తీసి.

నలుగురూ ఆ పావులా కాసుల్ని ఆలా నొసళ్ళ నంటుకొన్న వాటిని తుడిచివైచుకొని, ఇంకా నిదరలోనే మునిగిపోయి మూకీ భావంతోనే కనిపించారు. ఏకీభావంతోనే పొడకట్టారు.

వాళ్ళకు చేతులున్నాయి! యంటూ, లాతివాడు, క్రింద పడ్డ పావులాకాసుల్ని తీసి వాళ్ళ చేతుల్లో పెట్టాడు.

లేచునరికి మాణవకులివి, పూరా మానవశరీర కిశోరాలు!
కాళ్ళు! చేతులు! మొగాలు! బోరలు! ప్రేమ! పేగు! హేతు
వెఱుగని పెనకువ! వానకాళ్ళు!

.... .... .... .... ....

# డోలర్ పాట్రొనేజి

She : "The Britisher's is the best race"

He : "What of the American?"

She : "On May Flower the Britisher sailed to America with Adam and Eve in his sleeve; the American is none but the Britisher"

నీవు ఎప్పుడూ వినలేదూ? నీవు చరిత్ర ఎన్నడూ చదవలేదు?

పై ఇంగ్లీషు ఇంగ్లీషుగాను తెనుగు తెనుగ్గాను చదువుతూ అర్థం గావించుకొనే ఇంగ్లీషు తెనుగు మిశాన్ ఆంధ్రపాఠకులు కొందరైనా ఉండకపోరు. షి, హి, లు ఎవరో తెలియకపోరు ఇద్దరూ ఏంగ్లోఇండియన్ జాతికి చెందినవారు. భారతీయులు. ఎలప్రాయులు. ఎక్కణ్ణుంచి వాళ్ళకు తమ శరీరచ్ఛాయ వచ్చిందీ ఎఱుగనివారు. అందుచేత వొకరి వొంటిచాయ నొకరు చూచు కొంటూ, అదో సమస్యగా తలపోసికొంటూ, మెయిల్‌గాడీ వచ్చేదాకా వెయిటింగు రూము వసారాలోని బల్లమీద కూర్చుని యున్నారు. వాళ్ళకెదూరుగానే వొక అమెరికన్ సోల్జర్ చొక్కా లేక, టోపీలేక, బూట్సు మాత్రంగా, నిక్కర్ మాత్రంగా, విల బడి వంగి, ఒక గుడ్డువాగనలో ఇనపముక్కలు, బరువివి, ఎగరేస్తు, విసరుతూ పేరుస్తూయున్నాడు. ఎండ తీవ్రంగాఉంది.